ప్రజాశక్తి
ఆదివారం 27 నవంబర్ 2022 5 అనంతపురం

జెఎన్‌టియు పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు పరిధిలో నిర్వహించిన పరీక్షల ఫలితాలను శనివారం విడుదల చేసినట్లు పరీక్షల విభాగం డైరెక్టర్ ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ బి.చంద్ర మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీటెక్ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్19), ఒకటవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్15), ఒకటవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్15) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు, ఎంబిఎ మూడవ సెమిస్టర్ (ఆర్17), ఎంసిఎ మూడవ సెమిస్టర్ (ఆర్20,17), ఎంసి ఒకటవ సెమిస్టర్ (ఆర్09) ఎంసిఎ రెండవ సెమిస్టర్ (ఆర్09) సప్లిమెంటరీ పరీక్ష పలితాలను విడుదల అయ్యాయన్నారు. పరీక్షా ఫలితాల కోసం జెఎన్‌టియు వెబ్‌సైట్ http://jntuaresults.ac.inను సంప్రధించాలని తెలిపారు.

ట్యాగులు...బ్యాగులు మార్చి..!

◆ ఖరీఫ్‌కు మిగిలింది రబీకి ◆ వేరుశనగ విత్తన నాణ్యతపై సందేహాలు ?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

2022 ఖరీఫ్‌లో వేరుశనగ విత్తనకాయల పంపిణీ చేయగా మిగిలిన విత్తనాన్ని ట్యాగులు.. బ్యాగులు మార్చి రబీ సాగు చేసే రైతులకు అంటగడుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రబీలో వేరుశనగ పంట సాధారణంగా బోరు బావుల కింద సాగవుతుంది. రబీలో పండించే పంటను ఖరీఫ్‌లో ఇస్తారు. ఖరీఫ్‌లో పండిన పంటను ఈ రబీలో సేకరించి విత్తనకాయలు పంపిణీ చేయడం ఆనవాయితీ.. సీజన్ మారిన విత్తనం మొలకశాతంపై సందేహాలుంటాయి. అందుకే ఆ సీజన్‌కు ముందు పండి పంటను విత్తనకాయలుగా సేకరించి రైతులకు పంపిణీ చేస్తారు. ఈ బాధ్యతను ఏపీ సీడ్స్ పర్యవేక్షిస్తుంది. జిల్లాలో ప్రస్తుతం ఖరీఫ్ ముగిసి రబీ సీజన్ ప్రారంభమైంది. ప్రభుత్వం విత్తనకాయలను సబ్సిడీతో రైతులకు అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. సత్యసాయి జిల్లాలో తొమ్మిది వేల క్వింటాళ్లు, అనంతపురం జిల్లాలో 3800 క్వింటాళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మరో మూడ వేలు క్వింటాళ్లు ఎక్కడ అవసరమైతే అక్కడ పంపినీ చేసే విధంగా అధికారులు ఏర్పాట్లు చేసుకున్నారు. రబీలో పంపిణీకి సిద్ధం చేస్తున్న విత్తనకాయలపైనే అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ట్యాగులు... బ్యాగులు మార్చి

ఖరీఫ్‌లో పంపిణీ చేయగా మిగిలిన వేరుశనగ

విత్తనకాయల బ్యాగులకు సంబంధించిన ట్యాగులు, సంచులను మార్చివేస్తున్నారు. వాటిపై లేబుళ్లలో గతేడాది ఏప్రిల్‌కు సంబంధించిన వివరాలు ఉన్నాయి. అంటే మేలో ఖరీఫ్‌కు విత్తనకాయల పంపిణీ చేసియున్నారు. మిగిలిన విత్తనకాయలను సాధారణంగా వేలం ద్వారా సాధారణ వినియోగానికి ఉపయోగించేవారు. ఈ రబీలో విత్తనానికి తిరిగి ఖరీఫ్‌లో నాణ్యమైన విత్తనకాయలను సేకరించి ఇవ్వాలి. అకాని ఎపి సీడ్స్ అధికారులు అలా చేయకుండా ఖరీఫ్‌లో మిగిలిన సంచులపైనున్న ట్యాగులను, అదే విధంగా బ్యాగులను మార్చి కొత్తవిగా చూపించి రైతులకు అంటగట్టే ప్రయత్నాలు సాగుతున్నాయన్న ఆరోపణలున్నాయి. ఈ మేరకు ఎపి సీడ్స్ గోడౌన్స్‌లోనే ఈ ప్రక్రియ కొనసాగుతోంది. అనంతపురం జిల్లాలో రబీలో 46,724 ఎకరాలు, సత్యసాయి జిల్లాలో 37,924 ఎకరాల్లో వేరుశనగ పంట సాగవుతుంది. ఈ సీజన్‌లో పండే పంటనే వచ్చే ఖరీఫ్‌కు విత్తనకాయలనుగానూ సేకరిస్తారు. అంటే ఈ విత్తన నాణ్యతపైనే వచ్చే ఖరీఫ్ విత్తన నాణ్యతా ఆధారపడి ఉంటుంది. సాధారణంగా బ్రీడర్, ఫౌండేషన్ సీడ్స్‌ను రైతులకు అందుబాటులో ఉంచాలి. దీన్ని సర్టిఫైడ్ సీడ్‌గా పండించి వచ్చే ఖరీఫ్‌కు రైతులకు అందివ్వాలి. అలా కాకుండా రబీ విత్తనమే సరిగా లేకపోతే వచ్చే ఖరీఫ్ విత్తన నాణ్యతా గాల్లో దీపమే కానుంది.

నాణ్యమైన విత్తనం అందివ్వాలి
రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి.

వేరుశనగ విత్తనకాయలు నాణ్యతతో అందివ్వాలి. ఈ రకంగా మార్పులు చేసి ఇవ్వడం ద్వారా రైతులు నష్టపోయే అవకాశముంది. ఇప్పటికైనా ప్రభుత్వం విత్తన పంపిణీపైనా, నాణ్యతపైనా దృష్టి సారించాల్సి ఉంది.

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ కార్యాలయ సిబ్బంది

భారత రాజ్యాంగంతో పౌరులకు మార్గ నిర్ధేశం

కలెక్టర్ బసంత్ కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

భారత రాజ్యాంగం దేశ పౌరులకు గొప్ప మార్గ నిర్ధేశం గా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, మాట్లాడే హక్కులను కల్పించింద న్నారు. అంబేద్కర్‌తో పాటు పలువురు పెద్దలు ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని నిర్మించి ప్రజలకు దిశానిర్ధేశం చేశారన్నారు. రెండు సంవత్సరాల 11 నెలలా 18 రోజులు శ్రమించి రాజ్యాంగం రచించారన్నారు. కుల హక్కులు కల్పించా రన్నారు. ఎంతో పకడ్బందీగా రూపొందించిన రాజ్యాంగం వల్ల దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలు తమ హక్కులను వినియోగించు కుంటున్నారన్నారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని తాశీల్దార్లు ఎంపీడీవోలు ఇతర అధికారులతో రాజ్యాంగ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ భాగ్యరేఖ, స్పందన తహశీల్దారు గోపాలకష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

పుట్టపర్తి రూరల్: శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం నాడు రాజ్యంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్, డా॥బిఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదనపు ఎస్పీ కెవి.రామకష్ణ ప్రసాద్ జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మమహేశ్వర రెడ్డి, డిఆర్ఎ అడ్మిన్ ఆర్‌ఐ టైటస్, హోంగార్డు ఆర్‌ఐ శ్రీశైలం రెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న కందికుంట వెంకటప్రసాద్

బాధితుల పక్షాన పోరాటం : కందికుంట

ప్రజాశక్తి-కదిరి టౌన్

అధికార వైసిపి నాయకులు దౌర్జన్యంగా ఇల్లు షెడ్డు కూల్చివేసిన ఘటనలో బాధితులకు న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన పోరాడుతామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. వైసిపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారిన తరుణంలో రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరుతూ శనివారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన నివాసం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసిపి పాలనలో రాజ్యాంగం అపహాస్యం అవుతోందన్నారు. కదిరి రూరల్ కుమ్మరవాండ్లపల్లిలో వైసిపి నాయకుల దాడుల్లో బాధితులైన ఇమాంబీకు పోలీసులు అండగా నిలవాల్సింది పోయి వైసిపి నాయకులకు కొమ్ము కాయడం దుర్మార్గం అన్నారు. బాధితుల పక్షాన టిడిపి పోరాటం సాగిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

జియో ట్యాగింగ్‌ను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘంలో ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణం చేస్తున్న ఇళ్ల జియో ట్యాగింగ్‌ను అడ్మిన్, అమ్యూనిటి సెక్రేటరీలు త్వరతగితిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశించారు. శనివారం కొటిపి, మణేసముద్రం వద్ద నిర్మాణం చేస్తున్న ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లే అవుట్‌లో ఉన్నా సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలన చేశారు. విద్యుత్ కనెక్షన్ వెంటనే ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎఈ లక్ష్మీకాంత్‌కు సూచించారు. గృహ నిర్మాణ శాఖ అధికారికి పనులను త్వరతగితిన పూర్తి చేయాలని కోరారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు.

తోపుదుర్తి చందూ.. నోరు అదుపులో పెట్టుకో..!

ప్రజాశక్తి బత్తలపల్లి

రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తోపుదుర్తి చందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని బత్తలపల్లి తెలుగుదేశం పార్టీ నేతలు విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పరిటాల కుటుంబంపై చందు వ్యాఖ్యలు ఆయన అధికార పెత్తనానికి పరాకాష్ట అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిపై వ్యక్తిగత దూషణలు చేయడం సిగ్గుచేటన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రజలకు ఉపాధి కల్పించేందుకు పరిటాల కుటుంబం జాకీ పరిశ్రమను తెస్తే అక్రమ డబ్బు కోసం పరిశ్రమ యజమానులను బెదిరించిన నేతలు తోపుదుర్తి సోదరులన్నారు. అధికారంలో ఉండి అభివృద్ధికి పాటుబడకుండా అడ్డుకుంటున్నది తోపుదుర్తి సోదరలే అన్నారు. చందు మరోసారి టిడిపి నేతలపై విమర్శలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, సురేంద్ర నాయుడు, సుబ్బరాయుడు, జగ్గు, బీసీ సెల్ అధ్యక్షుడు సూరి, కేశవ, నాగభూషణ, రంగనాయుడు, మోహన, శ్రీనివాసులు, వెంకట్ రాముడు, శివయ్య, మారుతి గౌడ్, సాంబ, సదానంద, రవి, చంద్రశేఖర్ గౌడ్, రామకష్ణ శివయ్య పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

గడపగడపకూలో ఎమ్మెల్యే డా॥పివి.సిద్ధారెడ్డి

ప్రజాశక్తి-నల్లచెరువు

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే డా॥పివి.సిద్ధారెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని పి.కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని బాలేపల్లి ఎగువతాండా, బాలేపల్లి దిగువతాండా గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. డ్రెయినేజీ నీరు రోడ్లలో పారుతోందని, కాలువలు వేయించాలని గ్రామస్తులు కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ఇంజినీరింగ్ అసిస్టెంట్ పిలిచి డ్రెయినేజీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. గ్రామంలో అర్హులైన పేదలుంటే ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని సూచించారు. వైసిపి అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, సర్పంచి సోనాలమ్మ, ఎంపిటీసీలు భాస్కర్‌రెడ్డి, రమణరెడ్డి, సర్పంచులు శ్రీనాథ్ రెడ్డి, యూసఫ్, కోఆప్షన్ సభ్యుడు బట్టి హైదరవలి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ రామయ్య నాయుడు, సింగల్ విండో అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దందాలను జరగనివ్వను : ఎమ్మెల్సీ

హిందూపురం : హిందూపురం నియోజక వర్గంలో తాను ఉన్నంత వరకు అక్రమ వసూళ్లు, దందాలు ఉండవని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ స్పష్టం చేశారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం పట్టణంలోని కంసలపేట, మెయిన్ బజార్‌లో జరిగింది. మెయిన్ బజారులో వ్యాపారులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వార్డు కౌన్సిలర్ నాగేంద్ర బాబు, వైస్ ఛైర్మన్లు బలరామిరెడ్డి, జబివుల్లా, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు మారుతి రెడ్డి, రోషన్ అలీ, అయూబ్, మణి, బాబు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గడపగడపకూలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

వ్యవస్థలను నిర్వీర్యం చేసిన జగన్

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు శ్రమించి రాజ్యాంగం రచించి వ్యవస్థలను ఏర్పాటు చేస్తే ఏ మాత్రం గౌరవం లేని జగన్ విధ్వంసం సష్టించి చరిత్ర సష్టించారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఎమర్జెన్సీని తలపించే విధంగా ప్రతిపక్షాల పైన ప్రజాసంఘాల పైన అక్రమ నిర్బంధాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి న్యాయస్థానాలను కూడా గౌరవించడం లేదన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

ఏ రాష్ట్రంలో లేని విధంగా ఐదు వేల కోర్టు ధిక్కరణ కేసులు ఎదుర్కొంటున్న ఏకైక రాష్ట్ర మనదే అన్నారు. ఈ దుర్మార్గపు పాలనను ప్రజలు గమనిస్తున్నారని ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు.

పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

బెంగళూరు, కడప, విజయవాడ నగరాల మధ్య ఏర్పాటు చేస్తున్న జాతీయ రహదారి (గ్రీన్ ఫీల్డ్ యాక్సిస్ కంట్రోల్ ఎకనామిక్ కారిడార్) కింద ప్యాకేజీ 1 ఎన్‌హెచ్ 44 పనులు చేపట్టడానికి పర్యావరణ శాఖ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. శనివారం నాడు కలెక్టరేట్‌లో ఏపీ కాలుష్య నివారణ బోర్డ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ భాగ్యరేఖ ఎపిపిసిబి పర్యావరణ శాఖ అధికారి శంకరరావు, పర్యావరణ శాఖ ఇన్‌ఛార్జి కరీముల్లా, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇందులో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్‌రావు మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులు, పర్యావరణంపై స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తమ అభిప్రాయాలు చెప్పారన్నారు. ఈ సమావేశ చర్చల సారాంశాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. జిల్లాలో జాతీయ రహదారి పనులు కోడూరు నుంచి ప్రారంభమై కొత్తపల్లి వద్ద ముగుస్తుందన్నారు. భూములు కోల్పోతున్నందున తమకు ఉపాధి కల్పించాలని రైతులు కోరారు.

రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తాం : జెసి

ప్రజాశక్తి-మడకశిర

జాతీయ రహదారి నిర్మాణం వల్ల భూములను కోల్పోయే రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వ నిర్ధేశించిన మేరకు న్యాయమైన నష్టపరిహారం అందిస్తామని సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మడకశిర ప్రాంతంలో భూములు కోల్పోతున్న రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడికొండ నుంచి శిర జాతీయ రహదారి బైపాస్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఇందులో ముఖ్యంగా మడకశిర పట్టణం పరిధిలోని దాదాపు 140 మంది రైతుల భూములు 26.90 ఎకరాల భూమిని కోల్పోయారన్నారు. వీరందరికీ పరిహారం అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మార్కెట్లో భూముల ధరలు అధికంగా ఉన్నాయని, ఆ మేరకు పరిహారం అందించాలని కోరారు. ప్రభుత్వం భూములకు ఇచ్చే ధర చాలా తక్కువగా ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులు సంతప్తి చెందే విధంగా ధర నిర్ణయించి చెల్లించాలని కోరారు.దీనిపై మరోమారు రైతులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. అదేవిధంగా బళ్లారి, కళ్యాణదుర్గం నుంచి మడకశిర మీదుగా తుంకూరుకు వెళ్లే రైలు మార్గం ఏర్పాటులో భాగంగా మడకశిర పట్టణంలోని మైనార్టీ కాలనీలో దాదాపు 25 ఇళ్లను తొలగించాల్సి ఉంటుందని, వారికి కూడా మరోచోట పునరావాశం కల్పిస్తామని జెసి తెలియజేశారు.

సచివాలయాల తనిఖీ

మడకశిర : సచివాలయాల ద్వారా గ్రామస్థాయిలోనే ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. శనివారం ఆయన మండల పరిధిలోని కళ్ళుమరి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరుతెన్నులను సచివాలయ సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వీధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సకాలంలో విధులకు హాజరుకావలన్నారు. విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట తహశీల్దార్ ఆనంద్‌కుమార్, ఆర్‌ఐ చంద్రశేఖర్, సర్పంచి గంగమ్మ నాగరాజు పాల్గొన్నారు.

నిధులు దారిమళ్లినా పట్టించుకోరా..?

సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆగ్రహం

ప్రజాశక్తి-లేపాక్షి

తమ గ్రామంలో డ్వాక్రా సంఘం సభ్యుల నిధులను కొందరు దారి మళ్లించి, కాజేసినా దాని గురించి అధికారులు పట్టించుకోరా అని పులమతి ఎంపిటిసి నాగజ్యోతి ప్రశ్నించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి వెంకటరత్నమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులమతి ఎంపీటీసీ నాగజ్యోతి మాట్లాడుతూ పులమతి పంచాయతీ డ్వాక్రా సంఘాల నిధుల పంపిణీలో గోల్‌మాల్ జరిగిందన్నారు. సభ్యులు దగ్గర 30 నెలలుగా డబ్బులు వసూలు చేసి, దానిని బ్యాంకులో జమ చేయలేదన్నారు. ఈ అవినీతిలో సిసిల పాత్ర ఉందన్నారు. సంఘం సభ్యులు దీనిని ప్రశిస్తున్నా వారు స్పందించలేదన్నారు. దీనిపై ఉన్నతాధికారులు కూడా సరిగా స్పందించడం లేదన్నారు. పలు గ్రామాల్లో రోడ్లు వేయాలి అని సభ్యులు అడగ్గా పాత టెండర్‌లు రద్దు చేశామని, కొత్తగా పిలుస్తే ఎవ్వరూ పనులు చేసేందుకు ముందుకు రాకపోవడంతో రోడ్లు వేయలేదని ఇంజినీర్ అన్నారు. సమావేశం నిర్వహణపై ఎంపీటీసీలకు కనీస సమాచారం ఇవ్వలేదని కంచిసముద్రం ఎంపీటీసీ ఆదినారాయణ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగ మండల సర్వసభ్య సమావేశం కేవలం 45 నిమిషాల్లోనే ముగించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆంజనరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు లలితమ్మ, ఎంపీడీవో నరసింహ నాయుడు, తహశీల్దార్ బాబు, ఎంఇఒ నాగరాజు నాయక్, ఆర్‌డబ్ల్యూస్ రాధిక, ఏపీవో రషీద్, జ్యోతి, డాక్టర్ చిరంజీవి, హేమలత పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచులు

అంబేద్కర్‌కు వినతిపత్రం ఇస్తున్న సర్పంచులు

పంచాయతీల అభివృద్ధికి సంబంధించిన నిధుల మళ్లింపుపై సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. శనివారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొనకుండా సర్పంచులు నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. వెంటనే పంచాయతీ నిధులను పంచాయతీల అభివద్ధికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆదినారాయణ, సిద్ధు, వసుంధర, నాగేంద్ర, అశ్వర్థనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న యూనియన్ బ్యాంకు ప్రతినిధులు

యునియన్ బ్యాంకు ఖాతాదారులకు

నాణ్యమైన సేవలు

అనంతపురం : యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నట్లు డిజిఎం హరమోహన్‌సాహు తెలిపారు. శనివారం అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు యూనియన్ ముస్కాన్ పథకంపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ముస్కాన్ పథకంపై సమగ్రంగా రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజినల్ హెడ్ సింహాచలం, చీఫ్ ఆఫీసర్ గోపన్న, థామస్, బ్యాంకు ప్రతినిధులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్తిపంట పరిశీలన

పెద్దవడుగూరు : మండలంలోని చిత్రచేడు, మేడిమాకులపల్లి, మొలక తాళ్ల, పెద్దవడుగూరు, దిమ్మ గుడి గ్రామాల్లో సాగు చేసిన పత్తిపంటను నంద్యాల పరిశో ధన కేంద్రం శాస్త్రవేత్తలు రవికృష్ణారెడ్డి, అరుణకుమార్, శివరామకృష్ణ శనివారం పరిశీలించారు. పంటను సాగుచేసి నెలలు గడుస్తున్నా దిగుబడి రాకపోవడం, పురుగు, వైరస్ ప్రభావంతో పంట దెబ్బతిని రైతులను తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న శాస్త్రవేత్తలు పంటలను పరిశీలించి ఏఏ ఎరువులు, మందులు పచికారి చేశారో రైతులను అడిగి తెలుసుకున్నారు. నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయా ధికారిణి మల్లీశ్వరి, ఎఇఒలు సునీత, రజని, విఎఎలు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) ANANTAPURAMU.
DRA No. / 176 / 2022.
Between:
KAPIL CHITS HYDERABAD PVT. LTD, Anantapuramu Represented by its Legal Officer,
....DISPUTANT
AND
B. Muniswamy & Others
... OPPONENTS
NOTICE TO OPPONENTS No.1 to 3
OP.1. Bandi Muni Swamy, S/o. B. Appanna, R/at H.No. 13-1-849-22, Shiridi Nagar, Revenue colony, Anantapuramu (P&Dt.)
OP.3. Sugali Ramanjaneyule, S/o. S. Karrenna Naik, R/at : D.No. 2-50, Nereducharla, (V), Peapully (M), Kurnool (Dt).
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money for **Rs.34,454/-** and the same is posted for your appearance in the said Court on the **21-12-2022** by **11:00** a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
(By Order of Deputy Registrar of chits O/o of the District Registrar, Registration and Stamps Dept. D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Anantapuramu)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) ANANTAPURAMU.
DRA No. / 175 / 2022.
Between:
KAPIL CHITS HYDERABAD PVT. LTD, Anantapuramu Represented by its Legal Officer,
....DISPUTANT
AND
S.Shankar Babu & Others
... OPPONENTS
NOTICE TO OPPONENTS No.1 to 3
OP.1. S.Shankar Babu, S/o.S.Chinna Sreeramulu, R/at.H.No.368, Naliamada Main Road, Anantapuramu (Dt.)
OP.2. Chilamakuri Jagadeesh Babu, S/o. C.P.Yellappa, R/at H.No.8-854, Jaya Nagar, Ward-8, Kalyandurgam, Anantapuramu (Dt).
OP.3. Dasari Nataraj, S/o.D.Ramanna, R/at.H.No.1-100, Chabala, Vajrakarur, Anantapuramu (Dt).
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money for **Rs.73,429/-** and the same is posted for your appearance in the said Court on the **21-12-2022** by **11:00** a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
(By Order of Deputy Registrar of chits O/o of the District Registrar, Registration and Stamps Dept. D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Anantapuramu)

NAME CHANGE
METHAIGARI. ASMA SULTHANA (old name) W/o Vali Basha, 12-560, Padamati Geri, Tadipatri-515411. Changing my name from METHAIGARI. ASMA SULTHANA (old name) to MITAIGAR. ASMA SULTHANA (new name). Hence forth, I am being called as MITAIGAR. ASMA SULTHANA W/o MITAIGAR. VALI BASHA for all purposes.

NAME CHANGE
METHAIGARI. VALI BASHA (old name) S/o Meera Mohiddin, 12-560, Padamati Geri, Tadipatri-515411. Changing my name from METHAIGARI. VALI BASHA (old name) to MITAIGAR. VALI BASHA (new name). Hence forth, I am being called as MITAIGAR. VALI BASHA S/o MITAIGAR. MEERA MOHIDDIN for all purposes.

రాజకీయ రచ్చ-సమస్యలు పక్కదోవ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అత్యంత వెనుకబడి ప్రాంతంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ఉంది. ఇప్పటికీ పది శాతానికి మించిసాగునీటి వసతి లేని ప్రాంతంగా ఉంది. రైతు ఆత్మహత్యలు పరంపర కొనసాగుతూనే ఉంది. ఉపాధి కోసం ఏటా లక్షలాది మంది పొట్టచేతబట్టుకుని కర్నాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు వలసలుపోతున్నారు. ఇలా అనేక సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. పాలకులు మారుతున్నా.. ఇవి జిల్లావాసుల జీవితాల్లో పెద్దగా మార్పులు తీసుకురాలేకపోతున్నారు. వీటికి పరిష్కారమార్గాలను అన్వేసించాల్సిన నేతలు అసలు సమస్యలపై కాకుండా ఇతర వాటిని ముందుకు తీసుకొస్తున్నారు. ప్రధానంగా ఈ వారంలో జరిగిన రాజకీయ రగడలు అవే స్పష్టం చేస్తున్నాయి. రాప్తాడు, తాడిపత్రి, ఇతర నియోజకవర్గాల్లోనూ అభివృద్ధిపై కాకుండా వ్యక్తిగత ఆరోపణలు, ప్రత్యారోపణలకే ప్రాధాన్యతనిస్తుండటం గమనార్హం. గతంలో ఎన్నడూలేని విధంగా ఈఏడాది వర్షాలు పడ్డాయి. నీరు పుష్కలంగా కరువు నేలపై ప్రవహించినా దాన్ని నిలుపుకోలేని దుస్థితి నెలకొంది. ఒకవైపు తుంగభద్ర డ్యామ్‌కు 597 టిఎంసిల నీరు దిగువకు పోయింది. ఇంత పెద్దఎత్తున వరదొచ్చినా ఎగువ ప్రధాన కాలువకు 30 టిఎంసిలకు మించి నీరు జిల్లాకు చేరడం లేదు. ప్రధాన కాలువ ఆధునీకరణ పనులే మధ్యలో ఆగిపోయి ఉన్నాయి. దశబ్దకాలం దాటినా పూర్తికాక పూర్తి సామర్థ్యంతో నీటిని తీసుకోలేకపోతున్నాం. సమాంతర కాలువ డిమాండ్ ఎన్నికల హామీగా మారుతోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు డిమాండ్ చేయడం తరువాత పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. హంద్రీనీవా ప్రవాహ సామర్థ్యాన్ని ఆరు వేల క్యూసెక్కులకు పెంచాలని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ పనులు ముందుకు సాగలేదు. పరిశ్రమలు ఒక్క కియావచ్చినప్పటికీ తక్కిన పరిశ్రమలేవి కార్యరూపం దాల్చలేదు. వీటిపై చర్చలేవి జరగడం లేదు. గతవారంలో రాప్తాడు అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి రెండూ జాకీ పరిశ్రమ రాకపోవడంపై ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. నేతల బెదిరంపులతోనే పరిశ్రమ తరలివెళ్లిందని రెండు పార్టీల నేతలు విమర్శించుకోవడం రాజకీయంగా దుమారం రేపుతోంది. ఇంకోవైపు తాడిపత్రిలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అస్మిత్‌రెడ్డిపై రాళ్ల దాడి చేశారని టిడిపి ఆరోపిస్తుండగా, అదంతా కట్టుకథ అని వైసిపి వాదిస్తోంది. ఈ ఘటన తాడిపత్రిలో తీవ్రమైన ఉద్రిక్తతలకు దారితీసింది. అలాగే రాయదుర్గంలో డీజిల్ అక్రమ రవాణా విప్ కాపు రామచంద్రారెడ్డి కనుసన్నల్లో సాగుతోందని మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. ఇలా అన్ని నియోజకవర్గాల్లోనూ అవినీతి అంశాలపై విమర్శలు సాగుతున్నాయి. ఇదిలాఉంటే సిపిఎం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. మరికొన్ని చోట్ల నిరసనలు కొనసాగాయి. వరుసగా చోటు చేసుకున్న విద్యుత్‌ఘాతాలు మరో చర్చనీయాంశమైంది. బొమ్మనహాల్, అనంతపురం, కళ్యాణదుర్గంలో వరుసగా ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.

లింగ వివక్షపై అవగాహన

ప్రజాశక్తి-పుట్లూరు

ఆత్మకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

లింగా ఆధారిత వివక్షపై శనివారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఎంపిడిఒ యోగానందరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళలు, బాలికలపై జరిగే హింసలను అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ శ్రీదేవి, వైద్యాధికారి శ్రీవాణి, ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, ఎపిఎం వెంకటరామిరెడ్డి, ఎపిఒ చెన్నకేశవులు, అంగన్‌వాడీలు, మహిళా పోలీసులు, ఎఎన్‌ఎంలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : శ్రీ శక్తి మండల సమాఖ్యలో శనివారం లింగ వివక్షపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డాక్టర్ కళ్యాణ్‌కుమార్, ఎంపిడిఒ రామకృష్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దస్తగిరమ్మ మాట్లాడుతూ ఆడ, మగ అనే తేడా లేకుండా పిల్లల్ని పెంచాలన్నారు. ఆడపిల్లలే నేటి తరంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రవిచంద్రరాజు, సీసీ వెంకటేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ం లింగ వివక్షపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా వీవో, లీడర్లు సంఘ సభ్యులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం మధుమోహన్, సర్పంచి ఎగ్గిడి వరలక్ష్మి, సచివాలయ మహిళా పోలీసులు షబానా, అనూరాధ, సీసీ వెంకటరాముడు, వెలుగు సిబ్బంది, వీవో లీడర్లు, యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ రామకృష్ణను విమర్శించే హక్కు 'తోపుదుర్తి'కి లేదు..

ప్రజాశక్తి-గుంతకల్లు

నిత్యం ప్రజా, రైతు, కార్మిక సమస్యలపై పోరాటాలు చేస్తున్న సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణను విమర్శించే అర్హత రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి లేదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి అన్నారు. రామకృష్ణపై తోపుదుర్తి వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం స్థానిక పొట్టి శ్రీరాములు కూడలిలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్‌ఎండి.గౌస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విద్యార్థి దశలోనే ఎఐఎస్‌ఎఫ్ నాయకత్వ బాధ్యతలు తీసుకుని సమస్యలపై పోరాటాలు చేశాడని గుర్తు చేశారు. అంతేగాకుండా సిపిఐ నాయకుడిగా ప్రజాసేవ చేస్తూ అనేక పార్టీ పదవులు పొందుతూ మూడవసారి రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు.

ఒకసారి ఎమ్మెల్యే పదవిని అలంకరించినా నేటికీ సొంత ఇల్లు లేదన్నారు. అలాంటి ప్రజా నాయకుడిని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పీసీ కుళ్లాయప్ప, ఉమర్‌బాషా, షబ్బీర్, దౌల, పుల్లయ్య, మురళీకృష్ణ, మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి రామాంజినమ్మ, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు నందకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లేశ్వరస్వామి ద్వితీయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఉరవకొండ



పూజలు చేస్తున్న మాజీఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో వెలసిన పురాతన భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయం పునర్నిర్మాణం చేసి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజల్లో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.విశ్వేశ్వరరెడ్డి, తనయుడు ప్రణయ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళల కోలాటా ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో విడపనకల్, ఉరవకొండ మండలాల ఎంపిపిలు కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, చందా చంద్రమ్మ, జెడ్పిటిసి పార్వతమ్మ, ఉరవకొండ సర్పంచి లలిత, గ్రామ పెద్దలు ప్రకాష్‌గౌడ్, రాజన్న గౌడ్, వీరభద్రగౌడ్, బండయ్యగౌడ్, ఎర్రప్పగౌడ్, పి.వీరభద్రగౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, తిప్పయ్య, కరణం భీమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షార్ట్‌పుట్ పోటీలకు హెచ్‌పిఎస్ విద్యార్థులు

ప్రజాశక్తి-శింగనమల

విద్యార్థులను అభినందిస్తున్న హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్ యాజమాన్యం

రాష్ట్రస్థాయి షార్ట్‌పుట్ పోటీలకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు జిఎం రామసుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో అండర్-14 అమ్మాయిల షాట్‌పుట్ పోటీలో జాహ్నవి, అండర్-17 అబ్బాయిల చపక్‌తక్రా పోటీలో గణేష్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిఇఒ ప్రతాప్‌రెడ్డి, ఎజిఎం.శంకరనారాయణ, ప్రిన్సిపల్ కుసుమరేఖ, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం అభినందించారు.

ఎంపీ తలారి రంగయ్యకు పరామర్శ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

ఇటీవల అస్వస్థకు గురైన ఎంపి తలారి రంగయ్యను అనంతపురంలోని స్వగృహంలో వాల్మీకి సంఘం నాయకులు శనివారం పరామర్శించారు. మండలంలోని గురువు సంఘం అధ్యక్షుడు పరమేశ్వర, వాల్మీకి సంఘం గౌరవాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, తదితరులు రంగయ్యను కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ కమిటీ అధ్యక్షులు నాగరాజు, గుంతకల్, నేమకల్, ఉద్దేహాళ్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.



ఎంపి తలారి రంగయ్యను పరామర్శిస్తున్న నాయకులు

ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న శ్రీచైతన్య విద్యార్థులు, అధ్యాపకులు

ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-అనంతపురం

స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కోర్టు రోడ్డు 9వ బ్రాంచ్ శ్రీచైతన్య విద్యార్థులతో కలిసి శనివారం ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా టవర్‌క్లాక్ నుంచి టుటౌన్ పోలీస్‌స్టేషన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో వెళ్లున్న వారు సీట్ బెల్ట్ పెట్టుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ శివరాం మాట్లాడుతూ శ్రీచైతన్య విద్యాసంస్థలు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. తద్వారా ప్రజలో మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపళ్లు తబస్సుమ్, శాంతకుమారి, కోఆర్డినేటర్లు తిరుమలేష్, శ్రీనివాసరావు, డీన్లు అప్పలనాయుడు, రిషిబాల, గంగాధర, ఎఒ గోపాల్, పిఇటిలు సురేష్, హసేన్, ఉష, మహేష్, డాన్స్ మాస్టర్లు సాయి, విష్ణు, మధు, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

సర్పంచుల సమర శంఖారావాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-శింగనమల

ఈనెల 29న తిరుపతి నుంచి చేపట్టనున్న సర్పంచుల సమర శంఖారావం పాదయాత్రను జయప్రదం చేయాలని గుమ్మేపల్లి సర్పంచి డేగల లలితమ్మ, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యుడు డేగల కృష్ణమూర్తి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవి రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బీరు ప్రతాపరెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మిముత్యాలరావు ఆధ్వర్యంలో తిరుపతి నుంచి తిరుమలకి మహా పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. వెంకటేశ్వర స్వామి మెట్ల మార్గం వద్ద పాదయాత్ర ప్రారంభమై తిరుమల వరకు వెళ్లి, స్వామివారిని దర్శించుకుని రాష్ట్ర ప్రభుత్వం మనసు మార్చి 14, 15వ ఆర్థిక సంఘం నిధులను సర్పంచుల ఖాతాల్లోకి జమ చేయాలని వేడుకోనున్నట్లు తెలిపారు. అలాగే ఎంపిటిసిలకు గౌరవ వేతనం రూ.15వేలు ఇవ్వాలనే దాదాపు 12 డిమాండ్లను నెరవేర్చాలని కోరనున్నట్లు తెలిపారు.

ఇళ్లను పరిశీలించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి-పుట్లూరు

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ యోగానందరెడ్డి

హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా మండలంలో ఆవాస్ యోజన కింద మంజూరైన ఇళ్లను ఎంపిడిఒ యోగానందరెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బిల్లులు సక్రమంగా పడుతున్నాయా.. లేదా.. సిమెంట్ ఇస్తున్నారా.. అని ఇల్లు నిర్మించుకుంటున్న సంపంగి వెంకట పెద్దిరాజుతో అడిగి తెలుసుకున్నారు. ఇల్లు వేగవంతంగా నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ లోకేష్, ఎపిఒ చెన్నకేశవులు, పంచాయతీ కార్యదర్శి సరోజ, అసిస్టెంట్ ఇంజినీర్ సునీల్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం..

బెలుగుప్ప : బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలని ఆర్డీటీ ఎటిఎల్ నరేంద్ర పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంలోనే బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సమాజంలో రోజు రోజుకీ బాలికలపూ అత్యాచారాలు ఎక్కువవుతున్నాయన్నారు. వాటిని అరికట్టేందుకు ధైర్యంగా ముందుకురావాలని పిలుపునిచ్చారు. అలాగే మహిళలు ఇంటికే పరిమితం కాకుండా పురుషులతోపాటు బయటకు వచ్చి చిన్నతనంలోనే బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సిబ్బంది, సిఒలు చిన్న ఓబులేసు, దుర్గాప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

నేరాలు ఘోరాలు

వృద్ధురాలి ఆత్మహత్య

గుత్తి : మండలంలోని పి.ఎర్రగుడి గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు పురుగుల మందు తాగి శనివారం ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన అచ్యుతానందరెడ్డి భార్య లీలావతి (70) తరచూ కడుపునొప్పితో బాధపడుతూ ఉండేది. ఆ బాధను భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి అపస్మారకస్థితికి చేరుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు అనంతపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

చౌకబియ్యం పట్టివేత

గార్లదిన్నె : విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ వీరరాఘవరెడ్డి ఆదేశాల మేరకు శనివారం శింగనమల మండలం లోలూరు క్రాస్ వద్ద తనిఖీలు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న చౌకబియ్యాన్ని పట్టుకున్నట్లు సిఐ వెంకటరమణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. కర్నూలు జిల్లా పత్తికొండ నుంచి కర్ణాటకకు లారీలో అక్రమంగా తరలిస్తున్న 220 బ్యాగుల చౌకబియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ బియ్యాన్ని గార్లదిన్నె పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. ఈ తనిఖీల్లో డిసిటిఒ విజయలక్ష్మి, కానిస్టేబుల్ తాతెప్ప, విజయ్‌కుమార్, సిఎస్‌డిటి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి గుర్తు తెలియని మహిళ మృతి

తాడిపత్రి రూరల్ : రైలు కింద పడి గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి రూరల్ పరిధిలోని రైల్వేస్టేషన్ సమీపంలో చోటు చేస్తుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శుక్రవారం అర్ధరాత్రి ఓ మహిళ రైలు కింద పడి మృతి చెందినట్లు స్థానికుల సమాచారం అందించారన్నారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా మహిళకు సుమారు 37 సంవత్సరాల వయసు ఉంటుందని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోండి

గార్లదిన్నె : జగనన్న కాలనీల్లోని లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను డిసెంబర్ నెలాఖరికి పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటదాసు సూచించారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా గార్లదిన్నె జగనన్న లేఔట్స్ కాలనీలో పర్యటించి లబ్ధిదారులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్లులో భాగంగా ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కావున త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మండల ప్రత్యేక అధికారిణి శాంతి, ఎంపిడిఒ విజయభాస్కర్, మండల హౌసింగ్ ఎఇ విజయ్‌భాస్కర్, ఎపిఒ నాంచారమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

పుట్లూరు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఆస్మా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తైక్వాండో అండర్-19లో ఎస్.స్ఫూర్తి, కరాటేలో ఎస్.మానస, యోగాలో లతా రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరు కడపలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వీరిని పిఇటి పవన్‌కుమార్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థినులు అభినందించారు.

పత్తి, మిరపను పంటల బీమాలో చేర్చాలి

అనంతపురంకలెక్టరేట్ : పత్తి, మిరప పంటలను పంటల బీమాలో చేర్చాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ, చీనీ, దానిమ్మ, టమోటా, రబీలో అరటి, టమోటా పంటలకు మాత్రమే వాతావరణ బీమాను వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. ప్రధానంగా పత్తి, మిరప, పప్పుశనగ, ఇతర పంటలను ప్రధానమంత్రి ఫసల్‌బీమాలో చేర్చడం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కావున సిఎం జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వైఎస్‌ఆర్ పంటల బీమా ద్వారా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

4న ఉచిత కంటి వైద్యశిబిరం

రాయదుర్గం : రాయదుర్గంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో వచ్చేనెల 4న ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ, బ్రాహ్మణి సోషల్ వెల్ఫేర్, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించనున్న ఈ వైద్యశిబిరంలో నంద్యాలకు చెందిన శాంతిరాం కంటి ఆసుపత్రి వైద్యులు రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో డి.హీరేహాల్ వైసిపి మండల కన్వీనర్ వన్నూరుస్వామి, గుమ్మగట్ట జడ్పిటిసి మహేష్, రాయదుర్గం పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు గౌని ఉపేంద్రరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించాలని వినతి

రాయదుర్గం : రాయదుర్గం ఆర్టీసీ బస్సు డిపో నుంచి గతంలో నడుపుతూ నిలిపివేసిన బస్సు సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని సిపిఐ నాయకులు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్‌కుమార్‌కు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున, నాయకులు నరసింహులు, దుర్గన్న, తిప్పేస్వామి, గురుస్వామి మాట్లాడుతూ ఆర్టీసీ డిపో గతంలో నిలిపివేసిన రాయచూరు మీదుగా హైదరాబాద్, మంత్రాలయం, కూడ్లిగి, మరియు నైట్ సర్వీసులు గొడిసెలపల్లి, రంగసముద్రం, తాళ్లకెర, కలుగోడు, కెంచానపల్లి సర్వీసులను తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు. అదేవిధంగా రాయదుర్గం నుంచి చెళ్లకెర మీదుగా బెంగళూరు, నంద్యాల, ధర్మస్థల, కొత్త సర్వీసులను ప్రవేశపెట్టాలన్నారు.

చౌకబియ్యం సరిగా వేయడం లేదు..

మండల సమావేశంలో సభ్యుల ఆగ్రహం

పెద్దవడుగూరు : గ్రామాల్లో ప్రభుత్వ చౌకబియ్యం సరిగా వేయడంలేదని పలువురు సభ్యులు వాపోయారు. శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి శ్రీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ గుత్తి అనంతపురంతోపాటు పలుగ్రామాల్లో ప్రభుత్వ చౌకధాన్యం డిపోల నుంచి అందిస్తున్న ఇంటింటికీ బియ్యం పంపిణీ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. దీంతో కార్డుదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వాహనాలు ఇంటింటికీ రాకపోగా ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని గొడవకు దిగుతున్నారని సభ్యులు విచారం వ్యక్తంచేశారు. ఇకనుంచి అలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ఈరమ్మ తెలిపారు. అలాగే మరిన్ని సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ కుళ్లాయిస్వామి, తహశీల్దార్ ఈరమ్మ, ఎఒ మల్లీశ్వరి, మండల విద్యాధికారి రాముడు, ట్రాన్స్‌కో ఎఇ షఫీవుద్దీన్, ఎపిఎం ఈశ్వరయ్య, ఎపిఒ జయరామిరెడ్డి, గృహ నిర్మాణశాఖ ఎఇ అవినాష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన అధికార ప్రతినిధి 'దండు'



చంద్రబాబుతో శింగనమల నాయకులు

శింగనమల : మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబును శింగనమల మండలానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో తాను చేసిన కార్యక్రమాలను అధినేతకు వివరించినట్లు తెలిపారు. అలాగే పార్టీ నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంతోపాటు ఎమ్మెల్సీ ఓటరు నమోదును ఉత్సాహవంతంగా పూర్తి చేసినట్లు వివరించారు. ఇందుకు చంద్రబాబు స్పందిస్తూ 'శబాష్.. శ్రీనివాస్.. ఇలాగే సేవలతోపాటు పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించు.. మంచి భవిష్యత్ ఉంటుంది..' అంటూ ప్రోత్సహించినట్లు తెలిపారు. అధినేతను కలిసిన వారిలో టిడిపి నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, పార్లమెంటు కోశాధికారి శ్రీనివాసులుగౌడ్, ఎం.ఆదినారాయణ, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరుశురాం, తదితరులు ఉన్నారు.

అనంతపురం గ్రంథాలయంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పురుషోత్తం, ఎస్‌కెయూ రమేష్‌రెడ్డి, జవహర్‌లాల్ నెహ్రూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుజాత, ఉమెన్ ఏంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ అజిత, కళాశాల విభాగ అధిపతులు, ప్రధాన ఆచార్యులు, కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు. అలాగే నెహ్రూ యువ కేంద్రం పొలిటికల్ సైన్స్ విభాగం, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శ్యాంప్రసాద్, బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ ఆఫీసర్ సందీప్‌కుమార్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్‌కుమార్, అనంతరెడ్డి లెక్చరర్, పొలిటికల్ సైన్స్ రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రభుత్వ వైద్య కళాశాలలోని సెంట్రల్ హాలులో ప్రిన్సిపల్ డాక్టర్ మైరెడ్డి నీరజ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ కెఎల్.సుబ్రహ్మణ్యం, మెడికల్ కళాశాల అకడమిక్ వైస్ ప్రిన్సిపళ్లు డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి, షారోన్ సోనియా, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ నాగరత్నమ్మ, ఆఫీసు సూపరింటెండెంట్ రవికుమార్, డాక్టర్లు శివశంకర్‌నాయక్, హైమావతి, భవానీ, సుశీల కుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కార్పొరేషన్ : రాజ్యాంగ నిర్మాణా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నగరపాలక సంస్థ సమావేశ భవనంలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. అనంతరం ప్రజాప్రతినిధిలు, అధికారులు, సిబ్బంది కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయభాస్కర్‌రెడ్డి, సభ్యులు ఉమామహేశ్వరి, అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, నగరపాలక కార్యదర్శి సంఘం శ్రీనివాసులు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : రాజ్యాంగ నిర్మాణా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లాకేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎల్.ఎం. ఉమామోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఎల్.ఎం మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ లైబ్రేరియన్ ఇంతియాజ్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ శివశంకర్ ప్రసాద్, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

ఉరవకొండ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉరవకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపిపి చందాచంద్రమ్మ, వైస్ ఎంపిపి నరసింహులు, జడ్పిటిసి పార్వతమ్మ, సర్పంచి లలితమ్మ, ఉప సర్పంచి వన్నప్ప, పంచాయతీ కార్యదర్శి గౌస్, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గోవిందు, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, వైసిపి పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబులేసు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోపాలకృష్ణ, నాయకులు ఓబన్న, భీమేష్, శ్రీనివాసులు, గోవిందు, బసవరాజు, ఈడిగ ప్రసాద్, జోగి బీమా, తదితరులు పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ ముస్తాక్, రాయదుర్గం పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, వలిబాషా, వార్డు సభ్యులు, టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆనంద్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లి, ప్రధాన కార్యదర్శి ఇనాయత్, కౌన్సిలర్లు ప్రశాంతి, జ్యోతి, మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : భారత రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో రాజ్యాంగ పీటిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, జెఇ సుధాకర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ దివాకర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిటిసి గవ్వల రమాదేవి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఈరమ్మ, ఆర్ఐలు శ్రీనివాసులు, షేక్షావలి, జూనియర్ సహాయకులు పోతన్న, వీఆర్వోలు రమేష్‌రెడ్డి, కుళ్లాయిస్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ బోగన్‌గౌడ్, సర్వేయర్ రవితేజ, ఆర్ఐ బాలకృష్ణ, వీఆర్వోల సంఘం అధ్యక్షురాలు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యోగేశ్వరి, ఎంపిడిఒ నిర్మలకుమారి, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో అన్నివర్గాలకూ న్యాయం

ప్రజాశక్తి-హిందూపురం

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ కషి కారణంగానే భారత్ పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందని ఎమ్మెల్సీ షేక్ మొహమ్మద్ ఇక్బాల్ అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ షేక్ మొహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతు రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మెన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, కౌన్సిలర్లు మారుతీరెడ్డి, చిన్నమ్మ, మల్లికార్జున, రోషన్, ముస్తక్, అయూబ్, మణి, నాయకులు లోకేష్, స్టోర్ మూర్తి, లతీఫ్‌షేక్ పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యలయంలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వరులు, ఆర్ఐ భాస్కర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. ప్రజా సంఘాలు, టిడిపి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఉమర్ ఫారూక్ ఖాన్, దళిత సంఘం నాయకులు అదేప్ప, లైఫ్ వరల్డ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఉదయ్ కుమార్, గిరిజన నాయకులు కష్ణ నాయక్, టైలర్ గంగాధర్, వాల్మీకి పోరాట సమితి నాయకులు బోయ వెంకటేష్, బోయ తిమ్మరాజు, కాలెపల్లి రమేష్, చందన్, సల్మాన్, మూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణంలో..

రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు అందరూ కషి చేయాలని స్థానిక అదనపు జిల్లా జడ్జి శైలజ పేర్కొన్నారు శనివారం స్థానిక న్యాయమూర్తులు శ్రీధర్, స్పందన, రాజ్యలక్ష్మి, ఆనంద తీర్థలతో కలిసి భారత రాజ్యాంగ దినోత్సవాన్ని కోర్టు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ ఇందాద్, ఏజీపీ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలు ఆదర్శనీయమని రైల్వే పిఎస్‌సి మెంబర్ తలుపుల గంగాధర పేర్కొన్నారు. పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డిఎల్.ఆంజనేయులు, రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శి షేక్ మైనోద్దీన్, పట్టణ అధ్యక్షులు నందిశెట్టి బాబు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తలసాని దివాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చుకోట్ల గోవర్ధన్, జిల్లా నాయకులు జెట్టి ఆంజనేయులు, షేక్ షారుఖ్ పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవంలో వక్తలు

చిలమత్తూరు : భారత రాజ్యంగ దినోత్సవం సందర్బంగా శనివారం స్థానిక చిలమత్తూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వైసిపి, టిడిపి, వామపక్ష పార్టీలు ప్రజాసంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు విడివిడిగా పూలమాలలు వేసి నివాలు అర్పించారు. జూనియర్ కళాశాల, గ్రంథాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో రాజ్యంగ దినోత్సవాన్ని నిర్వహించారు.

అమడగూరు : మండల కేంద్రంలోని సీతిరెడ్డిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, అధ్యాపకులు రఘునాథ రెడ్డి, గంగన్న, ఇందాదుల్లా, నాగేంద్ర రెడ్డి, షానవాజ్, సూర్యప్రకాశ్, జయరామ్ నాయక్, సుధాకర్ పాల్గొన్నారు.

బత్తలపల్లి : భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం అందరూ బాధ్యతగా గుర్తించాలని బత్తలపల్లి తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీఓ సాయి మనోహర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లోనూ, విద్యాసంస్థల్లో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.

తాడిమర్రి : రాజ్యాంగా దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని గ్రంథాలయ అధికారి శీనానాయక్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి నిశాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి.లక్ష్మీనారాయణ, హెచ్ఎం జగన్‌మోహన్, ఉపాధ్యాయులు జీవానంద, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

రొద్దం : మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీపీ చంద్రశేఖర్, తహశీల్దార్ ఆనంతాచారి, ఎంపిడిఒ రాబర్ట్‌విల్సన్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి నబీ, ఈఒఆర్‌డి కేశవరెడ్డి, పిఒ రాజేందర్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలును వేసి నివాళులు అర్పించారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నాగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నాయకులు రామకష్ణ, మూర్తి, మండల అద్యక్షులు రవి, ఉపాధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : తహశీల్దార్, ఎంపిడిఒ, ఐకెపి కార్యాలయాల్లో రాజ్యంగా దినోత్సవాన్ని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.రవి, ఎంపిడిఒ డి.అంజనప్ప, ఎంపిపి జగన్మోహన్, వెలుగు సిబ్బంది మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కొత్తచెరువు : 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, శాఖ గ్రంథాలయం, గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల, బాలుర బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు చిన్న కష్ణారెడ్డి, సుమన శివయ్యచౌదరి, గ్రంథాలయ అధికారి కె.జయరాం తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, ఏబీఎన్ భాస్కర్ రెడ్డి, అధ్యాపకులు ఓబయ్య, హరి కిరణ్, వెంకటేశ్వర ప్రసాద్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

తలుపుల : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమానాయక్, మండల విద్యాధికారి వెంకట్రాముడు, ఈవోపీఆర్డీ శకుంతల, వెలుగు ఏపిఎం బాబ్జి పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలో రాజ్యంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు వేర్వేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగం విలువలు, దాని ఆవశ్యకత గురించి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవిత సత్యనారాయణ, జడ్పిటిసి సరోజమ్మ నరసింహమూర్తి, నాగేంద్ర, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి గోపీనాథ్ సీనియర్ న్యాయవాదులు రాధాకష్ణ, గోపాలరావు, అశ్వర్థనారాయణ, యుటిఎఫ్ నాయకులు భూతన్న, మూడులగిరియప్ప, ఆదినారాయణ పాల్గొన్నారు.

మడకశిరలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఈరన్న

ధర్మవరం టౌన్ : డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆర్డీవో తిప్పేనాయక్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలతోపాటు పలువురు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆర్డీఓతోపాటు ఇన్చార్జ్ ఎంఈఓ సుధాకర్నాయక్, హెచ్ఎం మేరి, ఉ పాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఛైర్‌పర్సన్ లింగం నిర్మల, వైస్ ఛైర్మన్లు భాగ్యలక్ష్మి. పెనుజూరి నాగరాజు, కమిషనర్ మల్లికార్జున, అధికారులు పూలమాల వేసి నివాళులర్పించారు. టిఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో కూడా రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుని పాఠశాల హెచ్ఎం ఉమాపతి. ఉపాధ్యాయులు రామకష్ణరాయర్, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ ముతకరమణ, ఉపాధ్యాయులు రాజ్యాంగ పేరిక ప్రతిజ్ఞచేశారు. కెహెచ్ ప్రభుత్వ డిగ్రీకళాశాల, పాలి టెక్నిక్ కళాశాలలో కూడా భారతరాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జీవన్ కుమార్, అధ్యాపకులు పాల్గొనగా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జెవి.సురేశబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిశేషయ్య, విభాగాధిపతిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ధర్మవరంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు, హిందూపురంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఇక్బాల్